కేంద్ర మంత్రిని కలిసిన మండల అధ్యక్షుడు

అక్కన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త : బిజెపి మండల అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రామంచ మహేందర్‌రెడ్డి శుక్రవారం కరీంనగర్‌లోని మహా శక్తి అమ్మవారి ఆలయంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌ను పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో కలసి మర్యాదపూర్వకంగా కలిసారు. మండల అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన మహేందర్‌రెడ్డిని కేంద్రమంత్రి సంజయ్‌కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో నాయకులు వేణు గోపాల్‌రావు, చెరుకు సంపత్, రవికుమార్, తిరుపతి నాయక్, రాకేష్‌రెడ్డి, సుమన్, రాజశేఖర్ ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

చెక్‌డ్యాం పనులను వెంటనే ప్రారంభించాలి

క్షమాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట నియోజకవర్గంలోని గోపాల్‌పూర్,కస్తూరిపల్లి చెక్‌డ్యాం పనులను అధికారులు వెంటనే ప్రారంభించాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో నారాయణరావుపేట మండలం గోపాల్‌పూర్ గ్రామంలో రూ 1కోటి 34 లక్షలతోపాటు చిన్నకోడూర్ మండలం కస్తూరిపల్లిలో చెక్‌డ్యాలం నిర్మాణానికి రూ. 3కోట్ల 28లక్షలను గత ప్రభుత్వంలోనే మంజూరు చేసుకున్నామని, టెండర్‌లు పూర్తయినా ఈ పనులు ప్రభుత్వం మారి పెండింగ్‌లో ఉండడంతో ఇటీవల రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి హరీష్‌రావు లేఖ రాయగా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. చెక్‌డ్యాంలు పూర్తయితే 200 ఎకరాల ఆయకట్టు కస్తూరి చెక్‌డ్యాం ద్వార,100 ఎకరాల ఆయకట్టలు సస్యశ్యామలం అవుతుం డడంతోపాటు గోపాలపూర్, మాటిండ్ల శేకర్‌రావుపేట గ్రామాలలో భూగర్భ జలాలు పెరుగుతాయ న్నారు. అనుమతులు వచ్చిన పనులను సంబందిత అధికారులు వెంటనే ప్రారంభించాలన్నారు.

మాట్లాడుతున్న హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించుకోవద్దు

ఎసిపి వాసాల సతీష్

హుస్నాబాద్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త: ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు కారణం కావద్దని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాల సందర్భంగా హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ, పట్టణ పరిసర ప్రాంతాల ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల గురించి సిఐ కోండ్ర శ్రీనివాస్, ఎస్ఐ తోట మహేష్‌తో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎసిపి సతీష్ మాట్లాడుతూ డ్రైవర్లు ప్రయాణికులతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరించవద్దని, వారిని భయభ్రాంతులకు గురి చేయవద్దన్నారు. ప్రతీ డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనాలకు ఇన్సూరెన్సులు, సంబంధితపత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయవద్దని, ఎవరైనా అనుమానాస్పద స్థితిలో కనిపిస్తే వెంటనే 100కు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

-ఇంటర్ బోర్డు పర్యవేక్షణాధికారి కిషన్

ఇంటర్ బోర్డు పర్యవేక్షణాధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రిన్సిపాల్

గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త): మార్చిలో ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నేపథ్యంలో కళాశాలకు రాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం కోసం, రాబోయే విద్యాసంవత్సరంలో అడ్మిషన్ల సంఖ్య పెంచడం కోసం ఇంటర్ బోర్డు ద్వారా నియమించబడిన పర్యవేక్షణ అధికారి కిషన్, సిద్దిపేట డిఐఈఓ రవీందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించినప్పటికీ విద్యార్థులు కొంత నిర్లక్ష్యం వల్ల ఉత్తీర్ణులు కాలేకపోతున్నారని, విద్యార్థుల్లో పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. వార్షిక పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉన్నందున పరీక్షల కోసం సమాయత్తం కావాలని సూచించారు. డిఐఈఓ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు శక్తివంచన లేకుండా కృషిచేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధంచేసి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు వెంకటరమణ, ప్రకాష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా చెప్యాల వెంకట్‌రెడ్డి

చెప్యాల వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త): బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా గజ్వేల్ పట్టణానికి చెందిన చెప్యాల వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి బిజెపి నేతలు అందరితో కలిసి సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. దేశంలో నరేంద్రమోడి నాయకత్వంలో పనిచేస్తామని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యునిగా నియమించినందుకు మెదక్ పార్లమెంట్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన చెప్యాల వెంకటరెడ్డిని గజ్వేల్ పట్టణానికి చెందిన వైష్ణవి స్వామి, వెన్నెల స్వామి, బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు.

బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి

-ప్రకటించిన బిజెపి అధిష్టానం

రామచంద్రాపురం, జనవరి 10, ప్రభాతవార్త: ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా రామచంద్రాపురంకు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు సి అంజిరెడ్డిని ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం ప్రకటన జారీ చేసింది. బిజెపి అభ్యర్థిగా ఖరారైన సి అంజిరెడ్డి సతీమణి గోదావరి పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా సేవలు అందిస్తున్నారు. సి అంజిరెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాలో గత 20 సంవత్సరాలుగా ఎస్ఆర్ ట్రస్ట్ నామంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తూ పేదల మనిషిగా మారిపోయారు. అంజిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి పెద్దల సభకు పంపితే నిరుద్యోగ యువతకు ఊరట కల్గే అవకాశాలు ఉంటాయని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ అధిష్టానానికి, కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు అంజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీవెంకటేశ్వర క్షేత్రంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి

-గోవింద నామ స్మరణతో మార్మోగిన క్షేత్ర సముదాయం.. ఘనంగా భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి. దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

వర్గల్, జనవరి 10 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో వైకుంఠ(ముక్కోటి) ఏకాదశి వైభవం సంతరించుకుంది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చరణల మధ్య సతీసమేతులైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారికి విశేష అభిషేకాలు, లక్ష తులసి అర్చన, శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. కాగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో క్షేత్రానికి శుక్రవారం తెల్లవారుజాము నుండే తరలిరావడం కనిపించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయగా, స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ సముదాయం గోవింద నామస్మరణతో మార్మోగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు యాయవరం రాజశేఖరశర్మ, దాచేపల్లి వెంకటకృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, ఇర్రి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్‌గుప్త, వెంకట్రాంరెడ్డి, శ్రీరాంరంగయ్య, గంగా శ్రీనివాస్‌గుప్త, దోసపాటి లక్ష్మణరావు, ఆలయ నిర్మాణదాత, వాసు గ్రూప్స్ చైర్మన్ బెజుగామ శ్రీనివాస్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములపై రియల్టర్ల నజర్...!

చెరువు భూమిని చదును చేసి..ఆక్రమించేందుకు యత్నం
అఖిల పక్ష నాయకుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన నిజం
బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్

చదును చేసిన భూమిని పరిశీలిస్తున్న అధికారులు,గ్రామస్థులు

హుస్నాబాద్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణల దందా యధేచ్ఛగా సాగుతోంది. ఖాళీ జాగా ఎక్కడ కనిపించినా అక్కడ అక్రమార్కులు వాలిపోయి వెంచర్లు వేసి సామాన్యులకు అంట గడుతూ ప్రభుత్వానికి సంబంధించిన కోట్ల ఆస్థిని కొల్లగొడుతున్నారు.హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూమిని కొంతమంది రియల్టర్లు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారనే విషయం వెలుగు లోకి వచ్చి కనీసం వారం రోజులు తిరగకుండానే ఇలాంటి సంఘటనే మరొకటి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... కోహెడ మండలంలో సముద్రాల గ్రామంలోగల గొండ్లవానికుంట చెరువును గ్రామానికి చెందిన కొంత మంది మాజీ ప్రజాప్రతినిధుల అండతో అక్రమార్కులు ఎకరం భూమి ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల గ్రామంలోని అఖిల పక్ష నాయకులు కోహెడ తహసీల్దార్‌తోపాటు హుస్నాబాద్ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో స్పందించిన అధికారులు గురువారం ఆర్ఐ సురేందర్ తోపాటు సర్వే యర్‌ను సర్వే నిమిత్తం గ్రామానికి పంపించారని సమాచారం అందుకున్న గ్రామస్థులు పెద్దఎత్తున చెరువు వద్దకు చేరుకుని ఆక్రమణకు గురవుతున్న భూమి వివరాలను వారికి వివరించారు.అయితే గ్రామంలోని సర్వే నంబర్ 849లోగల చెరువు కట్టకు హరితహారం కార్య క్రమంలో భాగంగా 240 తాటి,ఈతచెట్లను నాటారని, నాటిని మొక్కలతోపాటు చెరువు కట్టను సైతం అక్రమార్కులు రాత్రికి రాత్రే తొలగించినట్లు ఆరోపించారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి రేగుల తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోషల వివరణ కోరగా ఈ విషయంపై వారికి సమాచారం అందిన వెంటనే విషయాన్ని తహసీల్దార్‌తో పాటు స్పెషల్ ఆఫీసర్లకు వివరించామని, తొలగించిన మొక్కల స్థానంలో ఆక్రమించాలనే ప్రయత్నం చేసిన వారే తిరిగి పెడతామనే హామీ తీసుకున్నట్లు వివరించారు.అయితే గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపు 33 చెరువులు ఉండగా అందులో సగం చెరువులను కొంత మంది పూర్తిగా ఆక్రమించుకున్నారని అన్నారు. సంబందిత అధి కారులు గ్రామంలోని అన్ని చెరువులతో పాటు ప్రభుత్వ భూములను గుర్తించి అక్రమార్కుల పాలవకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.ఇదే విషయంలో కోహెడ తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లిన అఖిలపక్ష నాయకులు సర్వేయర్ నిర్వహించిన సర్వే దృవపత్రాలను సైతం తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయ కులు పున్న సత్తయ్య,చింతకింది శంకర్,చింతకింది శ్రీనివాస్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఆరె కిషోర్, కొల్ల రాంరెడ్డి, వంగర ముకుందరెడ్డి, డిష్ రమేష్, పిల్లి రజిని, అట్ల శ్రీనివాస్, కుమ్మరి వెంకన్న, చంద్రం, సాయి బైరి, ఎల్లకుమార్, అట్ల మహేష్ ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త): ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో కంటి వైద్యం, ఎముకల ఆపరేషన్, చిన్న పిల్లల వైద్య సేవలు, ప్రతి శుక్రవారం స్త్రీ నిపుణులచే వైద్యం, ప్రత్యేక వైద్య సేవలు నిర్వహించబడునని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు మెరుగ్గా ఉంటాయని, అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి డబ్బులను వృధా చేసుకోవద్దని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకే తాము ఉన్నామని, ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట మోహినిపుర వెంకటేశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం పురస్కరించుకొని శుక్రవారం భక్తులతో నిండిపోయింది. వేల సంఖ్యలో భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా ఉత్సవ మూర్తులను దర్శనం చేసుకున్నారు. ఉదయం 4 గంటల నుంచే ఆలయ ఆవరణలో వేలాది మంది భక్తులు బారులు తీరి నిలబడ్డారు. 5 గంటల ప్రాంతంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని, అమ్మవారిని, గోదాదేవిని దర్శించుకున్నారు. గంటల తరబడి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. భక్తులతో పాటు ప్రముఖులు,అయ్యప్పస్వాములు స్వామివారిని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పక్షాన ప్రముఖులను ఘనంగా సన్మానించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు బండ స్వయాంభూ లక్ష్మీ నరసింహా స్వామి క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఘనంగా ప్రారంభమైన ఓపెన్ టూ ఆల్ క్రీడా పోటీలు

హాజరైన అదనపు ఎస్పీ సంజీవరావు, అధికారులు, నాయకులు

గుమ్మడిదల, జనవరి 10 ప్రభాతవార్త: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదలలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓపెన్ టూ ఆల్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు, నియోజవర్గ స్థాయి నాయకులు, అధికారులు, ట్రస్ట్ సభ్యులు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, క్రీడాకారుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్‌రెడ్డి, ట్రస్ట్ ముఖ్య సభ్యులు చిమ్ముల నరసింహారెడ్డి, దేవేందర్‌రెడ్డి, మాజీజెడ్పీటీసీలు కోలన్ బాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, యువజన సంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేశంగౌడ్, మంద భాస్కర్‌రెడ్డి, ఎల్లయ్య, ఉదయ్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయకోటి రాజేష్, మొగులయ్య, మద్దుల బాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ సంజీవరావు

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

మల్లన్నసాగర్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయాలి

-ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త): మల్లన్నసాగర్ కెనాల్ నుండి హల్దీ వాగులోకి, కొండపోచమ్మ సాగర్ కెనాల్ నుండి కూడవెల్లి వాగులోకి, తుర్కపల్లి కెనాల్‌లోకి వెంటనే గోదావరి జలాలను విడుదల చేయాలని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులు నారుమళ్లు పోసుకొని సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ నుండి నీటిని విడుదల చేస్తే పంటలు పండించుకుంటారని అన్నారు. సీజన్ ప్రారంభమై చాలారోజులు అయినప్పటికీ కాలువల ద్వారా నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టమన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో సకాలంలో రైతులకు నీరు అందించారని, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం రైతుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టవా అని, రైతులు ఇబ్బందులు పడుతుంటే చూసీచూడనట్లు ఉండడం సరైందికాదన్నారు.ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వలేదని, గత కెసిఆర్ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లను నిర్మించారని, ప్రస్తుత ప్రభుత్వం రైతులపై కన్నెర్ర చేస్తూ రైతులు వేసుకున్న పంటలకు సాగునీరు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. సాగర్‌లలో పుష్కలంగా నీరు ఉన్నా దేశానికి అన్నం పెట్టే రైతు పొలాలకు సాగునీరు అందించకపోవడం బాధాకరమన్నారు. సాగునీరు అందించని పక్షాన వేలాదిమంది రైతులతో కలిసి కాలువల్లోకి సాగునీటిని విడుదలచేస్తామని ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

దగ్ధమైన సామాగ్రి, వంట సరుకులు

షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లు దగ్ధం

కొల్చారం, జనవరి 10 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు పెంకుటిళ్లు దగ్ధమైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం మండలపరిధిలోని సంగాయపేట గ్రామంలో జరిగింది. బాధితుడు నగరం నవాజ్ తెలిపిన వివరాల ప్రకారం తను, కుటుంబసభ్యులు భోజనం ముగించుకొని పొలం పనులకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ఇరుగుపొరుగు వారు పొగలు వస్తున్నాయని చెప్పడంతో వారు పొలం నుండి ఇంటికి పరుగులు తీశారు. చుట్టుపక్కల వారి సహాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఇంట్లోని సామాగ్రి, వంట సరుకులు పూర్తిగా దగ్ధమై లక్షల్లో ఆస్థినష్టం జరిగిందని బాధితుడు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఇల్లు తగలబడిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు, బిరువలో గల 50 వేల రూపాయల నగదుతో పాటు రెండు తులాల బంగారం ఖాళీ బూడిదయ్యిందని రోధించాడు. రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసినా రాలేదని బాధితుడు తెలిపారు.

ధర్మారం గ్రామంలో రెండు ఇళ్లు...

దగ్ధమైన పెంకుటిల్లు

వెల్దుర్తి, జనవరి 10 ప్రభాతవార్త: షార్ట్ సర్క్యూట్‌తో రెండు పెంకుటిళ్లు దగ్ధమైన సంఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన టామ్‌టామ్ నవీన్, టామ్‌టామ్ ప్రభాకర్‌ల పెంకుటిళ్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయ్యాయి. దీంతో ఇళ్లల్లోఉన్న బట్టలు, బియ్యం, టీవీలు, వంట సామాగ్రితోపాటు ఇతర సామాగ్రి కాలిపోయాయని, ఒక్కొక్కరికీ రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం జరిగిందని, ఇద్దరికి కలిసి లక్ష రూపాయల నష్టం జరిగిందని స్థానిక రెవెన్యూ అధికారులు అంచనా వేశారు.

రాంపూర్‌లో పూరి గుడిసె...

కొల్చారం, జనవరి 10 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు నివాస పూరి గుడిసె దగ్ధమైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కాశం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా పూరి గుడిసెలో మంటలు చెలరేగి దగ్ధమైనట్లు తెలిపారు. పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావడంతో లక్ష రూపాయలు నగదు కాలి బూడిదయ్యింది. అలాగే వంట సామాగ్రి, బట్టలు, బియ్యం, ధాన్యం పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు కాశం శ్రీనివాస్ తెలిపారు. నివాస పూరి గుడిసె దగ్ధమై దాదాపు 3 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. ఫైర్ ఇంజన్‌కు గ్రామస్థులు ఫోన్ చేయడంతో మెదక్ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పేయడంతో పక్కన ఉన్న పెంకుటిళ్ల వాసులు ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడికి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

పుల్‌కల్, జనవరి 10, ప్రభాతవార్త: గురువారం అక్రమంగా తరలుతున్న 50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను అధికారులు పట్టుకున్నారు. అధికారుల కథనం ప్రకారం... ఈ నెల 9వ తారీఖు అర్ధరాత్రి సమయంలో డిసిఎం (టిఎస్ 15 టిఈ 1685), మహేంద్ర (టిఎస్ 15 యుడి 0984)లలో సుమారుగా 50 క్వింటాళ్ల రేషన్ బియ్యంను తాడ్వాన్‌పల్లి నుంచి అక్రమంగా తరలిస్తుండగా వాహనాలను తనీఖీ చేయడంతో అక్రమంగా బియ్యంను తరలిస్తున్నట్లు గుర్తించి వామనాలను స్వాధీనం చేసుకుని వాహనాల డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి.. భార్యకు గాయాలు

కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్యకు గాయాలైన సంఘటన రాజీవ్ రహదారిపై దుద్దెడ శివారులో కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం జరిగింది. సిద్దిపేట త్రి టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... కొహెడ మండలం తంగెళ్లపల్లికి చెందిన ఎర్రవల్లి బాలకిష్టయ్య, భార్య రేణుకతో కలిసి ద్విచక్ర వాహనంపై సొంత గ్రామం నుండి కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నారు. ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం సమీపంలోకి రాగానే వెనకనుండి అతి వేగంగా, అజాగ

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్న దృశ్యం

పుల్‌కల్, జనవరి 10, ప్రభాతవార్త:
ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని శ్రీ వైష్ణవాలయాలు వైకుంఠ శోభను సంతరించుకున్నాయి. వైకుంఠ ఏకాదశిని పురష్కరించుకుని ఆలయాలకు భక్తులు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్నారు. సింగూర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి, పెద్దారెడ్డిపేట, ముదిమాణిక్యం గ్రామాల్లోని శ్రీ రామాలయాలు, చక్రియాలలోని శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి, వెండికోల్‌లోని వెండికొండపై వెలిసిన శ్రీ దేవి భూదేవి సమాతే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయాలకు చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రోడ్డుపై గుంతలను పూడ్పించిన పోలీసులు

నాగల్‌గిద్దలో బిటి రోడ్డుపై గుంతను పూడ్పింపచేయిస్తున్న పోలీసులు

నాగల్‌గిద్ద, జనవరి 10, ప్రభాతవార్త:
జాతీయరహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని పోలీసుఠాణా చౌరస్తా నుంచి కెనరా బ్యాంక్ వరకుగల బిటిరోడ్డుపై ఏర్పడిన గుంతలను పోలీసులు శుక్రవారం పూడ్పించారు. ఆర్‌అండ్‌బి అధికారుల సహకారంతో గుంతలను పూడ్పించడంతో వాహనచోదకులు ఆనందం వ్యక్తంచేస్తూ పోలీసులకు, ఆర్‌అండ్‌బి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏబివిపి ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

రామాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:
రామాయంపేట మండలకేంద్రంలో శుక్రవారం నాడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహింఆచరు. ఈనెల 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక మెదక్ చౌరస్తా నుండి వివేకానంద సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం స్వామి వివేకానందకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం చూపిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లోనే ఏబీవీపీ ముందుకు సాగుతుందని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బండారి ప్రశాంత్, నగర కార్యదర్శి హరిహర, సంయుక్త కార్యదర్శి నవీన్, అర్జున్ సాయి, కార్యకర్తలు ఆదర్శ్, కిరణ్, నరేందర్, పైవ్ శశాంక్, వంశీ, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

ఎర్రవల్లి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

మర్కుక్, జనవరి 10, ప్రభాతవార్త:
మండలపరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో తయారుచేసిన పౌష్టికాహారాన్ని పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ వెంకటరాములు ఆహార పదార్థాలను తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆహార పదార్థాలను, పౌష్టికాహారం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు, వ్యక్తిగత ప్రవర్తనను నేర్పించాలని తెలిపారు. విద్యార్థులు తీసుకువచ్చిన ఆహార పదార్థాలు చాలా బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు విజయ, రామకృష్ణారెడ్డి, ఓంకార్ రాధాకృష్ణ, కనకారావు, సువర్ణ, అన్నపూర్ణ, కవిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

గజ్వేల్‌లో దర్శనానికి బారులుతీరిన భక్తులు

గజ్వేల్, జనవరి 10, ప్రభాతవార్త:
గజ్వేల్‌పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 5 గంటల నుండి ప్రారంభమైన స్వామివారి ఉత్తర ద్వార దర్శనం సాయంత్రం వరకు కొనసాగింది. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పులిహోర ప్రసాదంతో పాటు లడ్డూను అందజేశారు. ఉదయం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అల్పాహారం అందజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వెంకటేశ్వరస్వామి ఆలయానికి సుమారు 20వేల వరకు భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

గ్రామానికి రక్షణకవచంగా సిసి కెమెరాలు

-గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి

పాములపర్తిలో సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న సిఐ మహేందర్‌రెడ్డి

మర్కుక్, జనవరి 10, ప్రభాతవార్త:
గ్రామాల్లో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు రక్షణకవచంలా పనిచేస్తాయని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి అన్నారు. మండలపరిధిలోని పాములపర్తి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను శుక్రవారం ఎస్ఐ దామోదర్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలోని ప్రధానకూడళ్ళలో, గ్రామశివార్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు అందరికీ అభినందనలు తెలిపారు. సిసి కెమెరాలతో గ్రామాల్లో కేసులు నమోదు కావడంలేదని, ఏచిన్న సంఘటన జరిగినా సిసి కెమెరాలద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, భద్రత, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, నాయకులు క్రాంతికుమార్, పద్మ నర్సింలు, మల్లారెడ్డి, లక్ష్మణ్, స్వామి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి పల్లకి సేవ

శ్రీకళ్యాణ రామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా పల్లకి సేవ

రామాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:
రామాయంపేట మండలకేంద్రంలోని పాండచెరువుకట్ట శ్రీకళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజాము సమయంలో స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామంలో పల్లకిసేవ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన పల్లకిసేవ పురవీధుల గుండా కొనసాగింది. మహిళలు మంగళ హారతులు, భక్తి గీతాలు, భజన కీర్తనలతో స్వామివారి పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయపూజారులు కూర్మాచలం సత్యనారాయణాచార్యులు, కూర్మాచలం శ్రీనివాసాచార్యులు, కూర్మాచలం రాఘవాచార్యులు, ఆలయకమిటీ అధ్యక్షులు నవాత్ ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు నక్క సిద్ధిరాములు, ప్రధానకార్యదర్శి మధునాల స్వామిగౌడ్, ఉపాధ్యక్షులు పటేరి రాము, ఆలయకమిటీ సభ్యులు నవాత్ నవీన్, నవాత్ మహేష్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండుగగా స్వామివారి ఊరేగింపు

కన్నులపండుగగా వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రామాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త ః
రామాయంపేట మండలకేంద్రంలోని శ్రీపద్మావతీగోదాసమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశివేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశిపర్వదినం పురస్కరించుకొని స్వామి వారి ఉత్సవమూర్తులకు పల్లకీసేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన పల్లకీసేవ పురవీధుల గుండా కొనసాగింది. మహిళలు భక్తిగీతాలు, భజనకీర్తనలు ఆలపిస్తూ మంగళహారతులతో స్వామివారికి పల్లకీసేవలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తరద్వారం గుండా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు వేదపండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానపూజారి నళ్ళన్ దిహాల్ వెంకటరామాచారి, కమిటీ అధ్యక్షులు తోట లక్ష్మీపతి, కొవ్వూరి లక్ష్మణ్, ఎనిశెట్టి అశోక్, కాసం సంతోష్, నవాత్ కిరణ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో కాంగ్రెస్‌నేతల పూజలు

గజ్వేల్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త:
గజ్వేల్‌మండలం కొడకండ్లగ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీచైర్మన్ గాడిపల్లి భాస్కర్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకట నర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క రేగొండగౌడ్, పంజాల రవిగౌడ్, సుదర్శన్, బిక్షపతి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రంలో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు స్పష్టం చేశారు.

మంజీరా విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

మంజీరా విద్యాయలంలో సంక్రాంతి సంబురాల దృశ్యం

రామాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:
రామాయంపేటపట్టణంలోని మంజీరావిద్యాలయంలో ముందస్తుగా ఘనంగా సంక్రాంతిసంబరాలను నిర్వహించడం జరిగింది. ఇందులోభాగంగా విద్యార్థినులు రంగవల్లులపోటీలో పాల్గొని చక్కగా ముగ్గులువేయడం జరిగింది. చిన్నపిల్లలకు భోగిపళ్లు పోసి వాళ్లని ఆశీర్వదించడం జరిగింది. భోగిమంటలు వేసి పతంగులు ఎగురవేశారు. పాఠశాల అంతా పండుగవాతావరణలతో నృత్యాలతో మారుమోగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, మౌనిక, మీనా, శ్రీశైలం, సంధ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆవరణలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

రామాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:
రామాయంపేటపట్టణంలోగల ప్రభుత్వం జూనియర్ కళాశాలలో శుక్రవారం ముగ్గులపోటీలు నిర్వహించారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు పలురకాల ముగ్గులువేసి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి అభినందించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ముగ్గుల రూపంలో బయటకు తీయడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకురాలు శ్రీదేవి, మంగ తదితరులు ఉన్నారు.

బివిఆర్ఐటిని సందర్శించిన ప్రొఫెసర్ క్రిస్టోఫర్ కొల్లిసన్

బివిఆర్ఐటి విద్యార్థులతో ప్రొఫెసర్ క్రిస్టోఫర్ కొల్లిసన్ తదితరులు

నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:
నర్సాపూర్‌పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌ను శుక్రవారం రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆర్ఐటి)నుండి ప్రొఫెసర్ క్రిస్టోఫర్ కొల్లిసన్ బివిరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌ని సందర్శించారు. ఈసందర్భంగా కెమిస్ట్రీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పని చేస్తుందోనని ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారితో తన విలువైన జ్ఞానాన్ని పంచుకున్నారు. ఇందుకు సంబంధించిన సలు విషయాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఇండస్ట్రీ రిలేషన్స్ డైరెక్టర్ పరుచూరి సతీష్‌చంద్ర, మేనేజర్ బాపిరాజు, ఉన్నత విద్యామండలి కో ఆర్డినేటర్ ప్రణిత, డీన్లు, హాడ్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

రాష్ట్ర యువజనసంఘాల అధ్యక్షులు కుర వేణుగోపాల్‌కృష్ణ

స్వామివివేకానంద జయంతివేడుకల్లో పాల్గొన్న ముఖ్యఅతిథి కుర వేణుగోపాల్‌కృష్ణను సన్మానిస్తున్న నల్లగాండ్ల అశోక్‌కుమార్

నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:
యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కుర వేణుగోపాల్ కృష్ణ అన్నారు. శుక్రవారం ఎల్లంకి డిగ్రీ కళాశాల అధ్వర్యంలో కళాశాల ల కరస్పాండెంట్ డాక్టర్ నల్లగాండ్ల అశోక్ కుమార్ నేతృత్వంలోనర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కుర వేణుగోపాల్ కృష్ణ హాజరు కాగా బొంతపల్లి అర్ఎస్ఎస్ ప్రతినిధి శ్రీకాంత్, కృషి విజ్ఞాన్ కేంద్రం చైర్మన్ లక్ష్మికాంతం, నర్సాపూర్ ఏఎస్ఐ కృష్ణ, హైకోర్టు అడ్వోకేట్ హరికాంత్, కోర్టు ఎంప్లాయ్ ఏర్పుల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామి వేవేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులరినపనంచారు. ఈసందర్భంగా వారు మాట్డాఉతూ యుదవత స్వామి వివేకారంద ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఆయన విదేవాలో మన భారతీ సంస్కృతిని అందరికి తెలియజేసిన మహారుబావుడని పేర్కొన్నారు. ఈ మేరకు ముువకుంతా సావనమి వివేకారంద అడుగుజాడల్లో పయనింఇచ జీవితంఓ 8ననసత సౌథయికి ఎదగాలన్నారు. అనంతరం విధ్యారుథలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవవ్గఆ పలువుకిని అలరింయారు. ఈమేరకు స్వామి వివేకారంద జయంతి వేడుకల్లోకళాశాల ల కరస్పాండెంట్ డాక్టర్ నల్లగాండ్ల అశోక్ కుమార్, ఎల్లంకి జూనియర్ డిగ్రీ కళాశాల ఆధ్యాపకులు రాజు దస్తగిరి, రుషేందర్ రెడ్డి, భూమేష్ హరికృష్ణ, సోమలింగం, కృష్ణ, లావణ్య, దివ్య, కావ్య,లయ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రామాయంపేట, జనవరి 10, ప్రభాతవార్త:
రామాయంపేట మండలకేంద్రంలోని మల్లన్న గుట్ట శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణం, జాతరమహోత్సవం ఆహ్వానపత్రికను ఆలయకమిటీ సభ్యులు ఆవిష్కరించారు. మల్లన్నదేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ఆలయప్రాంగణంలో ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 8నుండి 11వ తేదివరకు శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణ జాతరమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈకార్యక్రమంలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. కార్యక్రమంలో యాదవసంఘం రామాయంపేట సదర్‌సంఘం అధ్యక్షులు బత్తుల రవియాదవ్, వివిధ బెడసంఘాల అధ్యక్షులు బసన్నపల్లి రాజుయాదవ్, గాయంతి మల్లయ్య యాదవ్, ఎర్రగొల్ల రమేష్‌యాదవ్, అన్నమైన పోశయ్యయాదవ్, ఎర్రగొల్ల కిషన్, గాయంతి మల్లేశం, ఎర్రగొల్ల రాములు, గాయంతి ఎల్లయ్య, జల్లు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నేషనల్ కాంక్రీట్ కానో ఫైనల్ రేసింగ్ పోటీలు

పడవపోటీలను తిలకిస్తున్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు

నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో బివిరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ డిపార్టుమెంటు గత రెండురోజులుగా నిర్వహించిన జాతీయస్థాయి విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో ఫైనల్ రేసింగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం చివరిరోజున పడవపోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. క్యాంపస్లో పడవపోటీల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి 16కి పైగా బృందాలు ఎండ్యూరెన్స్ రేస్‌లో పాల్గొన్నాయి. ఈ పడవలపోటీలను డ్రోన్స్‌ద్వారా పర్యవేక్షించి విజేతలైనవారికి బహుమతి ప్రదానం చేశారు. మొదటిబహుమతి బివిరాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (బివిఆన్ఐటి) సివిల్ ఇంజనీరింగ్ విద్యారులకు, రెండవబహుమతి రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్, బాసర విద్యారులకు, మూడవబహుమతి విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, భీమవరం, విజ్ఞానభారతి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ విద్యార్థులకు వచ్చాయి. విజేతలను కళాశాల యాజమాన్యం, డైరెక్టర్, ప్రిన్సిపాల్, సివిల్ విభాగ అధిపతి అభినందిచారు.

శ్రీలక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:
నర్సాపూర్‌పట్టణంలోని ఆదిలక్ష్మీనారాయణ ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తరద్వారం నుండి ఆదిలక్ష్మీనారాయణస్వామిని మున్సిపల్‌చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ దంపతులు దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నర్సాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున ఆలయంలో పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్‌చైర్మన్ అశోక్‌గౌడ్ ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలకు కరువైన ప్రహరీ గోడ

సిర్గాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:
మండలపరిధిలోని వాసర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడలేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు గతంలో నిర్మించిన ప్రహరీ గోడ, పాఠశాల గేటు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రహరీ గోడలేక అటుగా వెళ్లే పశువులు, పందులు పాఠశాల ఆవరణలోకి చేరుకుంటుండటంతో విద్యార్థుల చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పోషకులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు విచారం వ్యక్తంచేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ, గేటును నిర్మించాలని ఉన్నతాధికారులకు నివేదించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగ్రాం తెలిపారు.

విష్ణు ఉన్నతపాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నర్సాపూర్, జనవరి 10, ప్రభాతవార్త:
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలోగల విష్ణు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రంగవల్లుల పోటీలు నిర్వహించగా ఈ పోటీలో విజేతలకు విష్ణు ఉన్నత పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్ విశ్వనాథ్, పాఠశాల ఏవో సురేష్‌ల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసినందులకు గాను ఉపాధ్యాయులను విద్యార్థులను పాఠశాల యాజమాన్య అభినందించింది.

ఫిజికల్ డెరెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

టిడిబిఎస్ నాయకుల డిమాండ్

కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త:
స్టడీ అవర్స్‌కు అలస్యంగా వచ్చిరంటు విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైర్టెర్ వాసును వెంటనే సస్పెండ్ చేయాలని టిడిబిఎస్ జిల్లా అధ్యక్షుడు దబ్బెట కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కుకునూరుపల్లిలో అయన విలేకరులతో మాట్లాడుతూ దుద్దెడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్టడీ అవర్స్‌కు అలస్యంగా వచ్చరనే సాకుతో విద్యార్థులను చితకబాదడం తీవ్రంగా ఖండిస్తునామన్నారు. విద్యార్థులో గుండెల్లో చిరకాలం మంచి ఉపాధ్యాయులుగా నిలిచిపోవాల్సిన ఉపాధ్యాయులే చిన్నారుల శారీరాలపై గాయాలను, మనస్సు వేదనను నింపుతున్నారని అవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికెనా అధికారులు స్పందించి పిడిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. అధికారులు నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తే రోడ్ల పై ధార్నాలు, రాస్తారోకో చేసి ఎస్సీ విద్యార్థులను కొట్టినందుకు పిడిపై ఎస్సీ, ఎస్టి అట్రాసీటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిజిపిఎ జిల్లా అధ్యక్షుడు తాడెం దశరథం, కుమార స్వామి, రాజు, లింగం, తదితరులు పాల్గొన్నారు.

అటో డ్రైవర్లకు అవగహన కార్యక్రమం

కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త:
రోడ్డుభద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుకునూరుపల్లిలో అటో డ్రైవర్లకు మద్యం తాగి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి వ్యక్తులను అటోల్లో ఎక్కించుకోవద్దని, అటోడ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అతివేగంగా వాహనాలు నడపవద్దని కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సై శ్రీనివాస్ అవగాహన కల్పించారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

అల్లాదుర్గం, జనవరి 10, ప్రభాతవార్త:
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని వేంకటేశ్వర ఆలయం భక్తులతో సందడిగా మారింది. ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు అల్లాదుర్గం గ్రామస్థులతో పాటు జిల్లాలోని ఆయాప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సెయింట్ జోసఫ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి

హుస్నాబాద్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త : పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా వారు వివిధ రంగులతో ముగ్గులు వేసి అందరిని అలరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులను అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో...

పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థినులు వివిధ రకాల ముగ్గులు వేసి అలరించారు. అనంతరం ప్రిన్సిపాల్,చైర్మెన్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి పంటలు పండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు వివరించారు. కార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం : మున్సిపల్ కమిషనర్

విజేతలకు బహుమతులు అందిస్తున్న కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, జనవరి 10, ప్రభాతవార్త : క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మిని స్టేడియంలో వాజ్‌పేయి అసోసియోషన్ ఆధ్వర్యంలో మై భారత్ ఎన్వైకె ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విన్నర్స్, రన్నర్స్‌కు నిర్వాహకులు బత్తుల శంకర్‌బాబుతో కలసి శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ సభ్యులు అనంతస్వామి, రాంప్రసాద్, రాజేందర్, చారీ, నరేష్, ఎంపైర్‌లు జాల శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే : అత్తు ఇమామ్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో ఎక్కుతున్న ప్రయాణికులు

ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తమ గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆర్టీసి అధికారులదే అని కాంగ్రెస్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట నుండి కరీంనగర్ వెళ్లేందుకు బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఇమామ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పూజల హరికృష్ణ ద్వారా తెలుసుకున్నారు. వెంటనే స్పందించి సిద్దిపేట కంట్రోలర్ వద్దకు వెళ్లిన ఇమామ్ ప్రయాణికుల ఇబ్బందులను వివరించి ప్రత్యేకంగా రెండు బస్సులు వేయాలని కోరడంతో అధికారులు రెండు బస్సులను కేటాయించి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు. ఈ విషయంలో చొరవ తీసుకుని ప్రయాణికుల ఇబ్బందిని పరిష్కరించిన కాంగ్రెస్‌నాయకుల తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఇమామ్ మాట్లాడుతూ బస్సుల విషయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

రైతులకు ఎరువుల కొరత ఉండవద్దు : ఎవో

ఎరువుల దుకానాలు తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి

సిద్దిపేట అర్బన్, జూలై 10,ప్రభాతవార్త : మండలంలోని రైతులకు ఎరువుల కొరత ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రాలకు ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా సాగైన పంటలను దృష్టిలో ఉంచుకుని దుకాణాలలో ఎరువుల కొరత ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. దుకాణదారులు అధిక దరలకు ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ దుకాణాదారుడు కచ్చితంగా రికార్డులను నిర్వహించాలని ఆయన సూచించారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి : డిఇవో

ములుగు, జనవరి 10 (ప్రభాతవార్త): విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి కిషన్‌లు సూచించారు. శుక్రవారం ములుగులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదవాలన్నారు. అలాగే అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశికళ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిద్దిపేట, మేడ్చల్ విద్యాశాఖ అధికారులు

రేపటి నుంచి మోతిమాత జాతర ఉత్సవాలు

జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఘనంగా జరుపుకునే మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో కొలువున్న మోతిమాత ఆలయ జాతరు ఉత్సవాలకు ఆలయం ముస్తాబయింది. జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు చేశారు. జాతర ఉత్సవాలకు హాజరుకావాలని కమిటి బాధ్యులు పలువరు ప్రముఖులకు ఆహ్వాన ప్రతికలు అందచేశారు. ఈ నెల 12న ఉదయం ధ్వజారోహణంతో జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 13న మోతిమాతకు గిరిజనులు తమ నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనుమని ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు కిషన్‌రావు పవార్, అధ్యక్షులు కేసు సింగ్‌లు తెలిపారు. జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసేందుకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆర్‌డిఓ రాంరెడ్డి, డిఎస్‌పి పి రామ్మోహన్‌రెడ్డిలు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై అమ్మవారిని దర్శించుకోనున్నారు. జాతర ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోనుండటంతో భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర ఉత్సవాల్లో అక్రమ మద్యం సరఫరా కాకుండా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చెక్‌పోస్టును సైతం ఏర్పాటు చేశారు. పోలీసులు, విద్యుత్ శాఖ, మున్సిపల్ తదితర శాఖల ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించి ఉత్సవాలు ఘనంగా ముగిసేలా అధికారులు, కమిటి బాధ్యులు, గిరిజన ప్రముఖులు తగు చర్యలు తీసుకున్నారు.

జాతత ఉత్సవాలకు ముస్తాబైన మోతిమాత ఆలయం(ఇన్‌సెట్‌లో కొలువై వున్న మోతిమాత)

వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న విశ్వకర్మ సంఘం నాయకులు

జగదేవ్‌పూర్‌లో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త): శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం జగదేవ్‌పూర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిపించారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, 8.30 గంటలకు స్వస్తి పుణ్యహవాచనము, 9 గంటలకు ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం, 10గంటలకు స్వామివారి కళ్యాణం, 11.30 గంటలకు మహా మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం, 12 గంటలకు తీర్థ ప్రసాద వితరణ, 12.30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జగదేవ్‌పూర్‌లోని విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులతో పాటు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటచారి, గడియారం వెంకటేశంచారి, గడియారం స్వామిచారి, దిలాల్‌పూర్ యాదగిరిచారి, ముత్యాల విఠల్‌చారి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

కొల్చారం, జనవరి 10 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. భక్తులు మండల పరిధిలోని ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కొల్చారం మండల పరిధిలోని సంగాయపేట గ్రామంలో వెంకటాద్రి గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుస్నాబాద్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త : నేడు (శనివారం) హుస్నాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించనున్న ఎలక్ట్రికల్ పోల్ వర్క్స్ నిమిత్తం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పోతారం వైపు విద్యుత్ సరఫరాలో ఉదయం 10.30 నిమిషాల నుండి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం కలుగుతుందని టిజిఎస్‌పిడిసిఎల్ ఏఈ శశిధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కొల్గూరు పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గజ్వేల్ టౌన్, జనవరి 10 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం కొల్గూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతోపాటు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లతామంగేశ్వరి మాట్లాడుతూ భోగి, కనుమ, సంక్రాంతి పండుగల ప్రాముఖ్యతను తెలియజేసి, పిండివంటలు చేసుకొని అందరూ ఆనందంగా గడపాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రణీతరాణి, హరిప్రసాద్, శ్రీనివాస్, శివలింగం, విద్యాసాగర్, ఉజ్వల, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు పుస్తకాల పంపిణీ

సిర్గాపూర్, జనవరి 10, ప్రభాతవార్త: డిఎస్‌సి 2024 ద్వార నియామకం అయిన నూతన ఉపాధ్యాయులకు సంగారెడ్డి జిల్లా పిఆర్‌టియు టిఎస్ శాఖ సహకారంతో సిర్గాపూర్ మండల శాఖ నేతృత్వంలో మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ శుక్రవారం సర్వీసు పుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్ర నర్సింగ్ చౌహన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా బాధ్యులు బన్సీలాల్, మండల కార్యదర్శి లక్ష్మణ్, ఎల్బీ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

నర్సాపూర్ జనవరి 10. ప్రభాతవార్త :

లారీ బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ బి.లింగం కథనం ప్రకారం.. శివంపేట్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్(26) స్నేహితుడు నాగరాజు (25) కలిసి సొంత పనుల నిమిత్తం కొంపల్లి వెళ్లి వస్తున్న క్రమంలో నర్సాపూర్ ఎన్జీవోస్ కాలనీకి చౌరస్తా వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి వస్తున్న లారీ వేగంగా వచ్చి ఇద్దరు స్నేహితులు వెళ్తున్న బైకును బలంగా ఢీకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో వీరు అక్కడికక్కడ మృతి చెందారని చెప్పారు. కాగా మృతులు దుర్గాప్రసాద్‌కు భార్య ఓ కూతురు ఉన్నారని, నాగరాజుకు భార్య మేఘమాలతో పాటు ఓ కూతురు ఉన్నారని తెలిపారు. ఇద్దరు స్నేహితులు ఒకేసారి రోడ్డు ప్రమాందలో మృతి చెందడంతో అల్లిపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.లింగం తెలిపారు.



ఉప తహసీల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రైతు భరోసా రూ. 15 వేలు ఇవ్వాల్సిందే

-బిజెపి మండల అధ్యక్షుడు పలువు గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జనవరి 10 ప్రభాతవార్త: బిజెపి మండల అధ్యక్షుడు పలువు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులను మోసం చేసి గద్దెనెక్కిందని, రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ. 12 వేలకు కుదించిందని, 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు రుణమాఫీ చేయలేదన్నారు. కౌలు రైతులకు రూ. 12 వేలు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ ధర ఇస్తామని సన్న వడ్లకు మాత్రమే ఇవ్వడం జరుగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ పబ్బం గడుపుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా పోచుగారి రవీందర్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.రాజిరెడ్డి, బి. రాఘవరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చింతల యాదగిరి, నర్సంపల్లి రాజిరెడ్డి, బూత్ అధ్యక్షులు శివకుమార్ యాదవ్, కార్యకర్తలు మాధవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహ, బుచ్చగారి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

వెల్దుర్తి, జనవరి 10 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం మండలంలోని హస్తాల్‌పూర్‌లో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, వెల్దుర్తిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో స్వామివారిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించుకున్నారు. ఆలయాల్లో భక్తులు ఎంతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకొని మొక్కలను తీర్చుకున్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర దర్శనం ద్వారా స్వామి వారిని దర్శనం చేసుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామివారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మల్లేశం, నర్సింహారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన వైకుంఠపురం దేవాలయం

భక్తులతో కిటకిటలాడిన వైకుంఠపురం

సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 10, ప్రభాతవార్త : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు వెళ్లి పూజలు చేసుకున్నారు. సంగారెడ్డి సమీపంలోని వైకుంటపురంలోగల శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు తెల్లవారుజాము నుంచే పూజలు చేసుకునేందుకు బారులు తీరారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ నిర్వహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఉదయం ఐదు గంటల నుంచి ప్రారంభమైన భక్తుల తాకిడి రాత్రి వరకు కొనసాగింది. సంగారెడ్డి జిల్లాతో పాటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. రాజకీయ ప్రముఖులతోపాటు భక్తులు వేలాదిసంఖ్యలో పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కూచిపూడి నృత్యాలు, భజనలు చేశారు.

అభాగ్యులను ఆదుకోవడమే ఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

గజ్వేల్ టౌన్, జనవరి 10 (ప్రభాతవార్త): అనాథలు, అభాగ్యులను మానవత్వంతో ఆదుకొని తమవంతు సహాయం చేస్తూ భవిష్యత్తుపై భరోసాను కల్పించడమే లక్ష్యంగా ఎస్ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ అధ్యక్షరాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామంలో తల్లి మరణించి తండ్రి మతిస్థిమితం కోల్పోయిన ముగ్గురు పిల్లలకు నిత్యావసర సరుకులు, బట్టలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం నాగమణి, నర్సింలు దంపతులకు రాజేందర్, హరికృష్ణ, చందు ముగ్గురుపిల్లలు ఉన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నాగమణి మరణించగా ఆమె భర్త నర్సింలు మతిస్థిమితం కోల్పోయి నాగమణి అంత్యక్రియల్లో కూడా పాల్గొనకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడు. వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకొని అంత్యక్రియలు జరిపించారు. విషయం తెలుసుకున్న తాము ఫౌండేషన్ ద్వారా సహాయం అందించినట్లు తెలిపారు. ముగ్గురు చిన్నారులను ఆదుకోవడానికి మానవతావాదులు, ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్ట్ మన్నె గణేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు బాకి నర్సింలు, బాలేష్, పిట్ల స్వామి, గ్రామస్తులు స్రవంతి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ కుట్రలకు బిఆర్ఎస్ నేతలు భయపడరు

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్‌చంద్ర

చిన్నకోడూరు, జనవరి 10, ప్రభాతవార్త : కాంగ్రెస్ చేసే కుట్రలు, కుతంత్రాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడేవారు కాదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్‌చంద్ర అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపిపి కీసర పాపయ్య, నాయకులు జంగటి శ్రీనివాస్‌తో కలసి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ముంచేందుకు పూనుకుందని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడేందుకు కెటిఆర్, హరీష్‌రావులు ముందు నడుస్తుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. బిఆర్ఎస్‌పార్టీ ఉద్యమాలతో పుట్టిందని కాంగ్రెస్ పెట్టే కేసులకు ఎవరూ భయపడరన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంవత్సర కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై పెట్టిన ఫోకస్ ఇచ్చిన హామీలమీద పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల కేంద్రంలో వాలీబాల్ పోటీలు

కొమురవెల్లి, జనవరి 10, ప్రభాతవార్త : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు(శనివారం) వాలీబాల్ పోటీలను బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బొంగు రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో నిర్వహించబోయే పోటీలు పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమౌతాయని, గెలుపొందిన మొదటి జట్టుకు రూ. 11,111, ద్వితీయ బహుమతిగా రూ.5,555 నగదు అందిచనున్నట్లు వివరించారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్ : అంజయ్య

అక్కన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త : పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జేరిపోతుల అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కొంత మంది గతంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది అయిన ఖర్చులను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను పార్టీ నాయకులతో కలసి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గొర్ల స్వప్నశ్రీనివాస్, సారయ్య, గొర్ల రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ హరికృష్ణ

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి



వెంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న హరికృష్ణ, కుటుంబసభ్యులు

సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పూజాల హరికృష్ణ అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా సిద్దిపేటలోని శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామిని కుటుంబ సమేతంగా ఉత్తర వైకుంఠ ద్వార దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తుందన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి, మహిపాల్‌రెడ్డి, రాజిరెడ్డి,శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

బూర్గుపల్లి పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

మాట్లాడుతున్న టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు

గజ్వేల్, జనవరి 10 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం టివైఆర్ ఫౌండేషన్, విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు పాల్గొని మాట్లాడారు. టివైఆర్ ఫౌండేషన్ ద్వారా గజ్వేల్ పట్టణ ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు పుస్తకాలను, బీరువాలను అందించామని తెలిపారు. అనంతరం విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మూఢాచారాలు, నమ్మకాలను నిర్మూలించటానికి పలు పాఠశాలల్లో విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటుచేసి విద్యార్థులను చైతన్యపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టివైఆర్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు వి.సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, అర్జున్, అబ్దుల్‌ఫీక్, కవిత, ప్రసన్నలక్ష్మి, శివ పాల్గొన్నారు.

వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో రంగోలీ పోటీలు

వెల్దుర్తి, జనవరి 10 ప్రభాతవార్త: మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రంగోలీ పోటీలు నిర్

కళాశాలను తనిఖీచేసిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

కళాశాలను పరిశీలిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్‌రావు

మనూర్, జనవరి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్‌రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలకు చేరుకున్న గోవింద్‌రావు కళాశాల ఆవరణను పరిశీలించ కళాశాలలో పలురికార్డులను పరిశీలించారు. క్రమశిక్షణతో విద్యను అందు కుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశా లలో ఉత్తీర్ణతాశాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ సాయిబాబ, అధ్యాపకులు శివాజీ, రాములు, విఠల్, మల్లేశ్వరి, ఆసిఫ్, భాగ్యలక్ష్మి, జగదీశ్వరి, నాగప్ప, అబ్దుల్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

విజ్ఞానజ్యోతి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతిముగ్గులు వేస్తున్న దృశ్యం

ఝరాసంగం, జనవరి 10, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన ఝరాసంగంలోని విజ్ఞానజ్యోతి మోడల్‌పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తుగా సంక్రాంతిపండగను జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థి నులు అందంగా ముగ్గులువేయగా బాలురు, ఉపాధ్యాయులు పతంగులను ఎగరేసి పండగను పసందుగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో విద్యా ర్థులు ఆటపాటలతో, కోలాటాలతో సందడి నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.నాగన్న, ప్రధానోపాధ్యాయులు బి.శ్వేత, ఉపాధ్యాయులు బి.సాయికుమార్, జి.మల్లయ్య, రోజా, స్రవంతి, నాగలక్ష్మి, విద్యారాణి, లక్ష్మి, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్‌కమిటీ చైర్మన్

జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:

పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని మార్కెట్‌కమిటీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ ఆగమ సాయిచరణ్ వైస్‌చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, డైరెక్ట ర్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు కండెం సుజాత, శేఖర్, వంశీ, జాఫర్, కిషన్ రాథోడ్, మల్లారెడ్డి, రైకోడ్ నర్సింహులు, శంకర్‌పాటిల్, సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్‌సెక్రటరీ శ్రీనివాస్, వీర్‌శెట్టి, అశోక్, ఏడిఏ బిక్షపతి, కాంగ్రెస్‌నాయకులు హుగ్గెల్లి రాములు, ఖాజా మియా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

శ్రీవిద్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతివేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

పాపన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త:

మండలపరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా సంక్రాంతి సంబు రాలు జరుపుకున్నారు. శనివారం నుంచి పాఠశాలలకు సెలవురోజులు కావ డంతో శుక్రవారమే పండగను పసందుగా ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల ఆవరణలో రంగురంగుల ముగ్గులువేయగా బాలురు గాలిపటాలను ఎగురేస్తూ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.

పదవీవిరమణ వయసు పెంచడం సరికాదు

-టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్‌కుమార్

ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్‌కుమార్

జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:

ఉద్యోగుల పదవీవిరమణ వయసును పొడగించడం సరికాదని టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వై.అశోక్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణం లోని శాంతినగర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యా యులు జి.చంద్రశేఖర్ పదవీవిరమణ పొందడంతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వై.అశోక్‌కుమార్ హాజరైనారు. కార్యక్రమంలో నాయకులు రాములు, ఉపాధ్యక్షులు లక్ష్మయ్యయాదవ్, అధ్యక్షులు సోమ శేఖర్, ప్రధానకార్యదర్శి అనుముల రాంచందర్, పూర్వఅధ్యక్షులు నాగారం శ్రీనివాస్, రాష్ట్రకౌన్సిలర్లు రాంచందర్ భీంవంశీ, నాగేశ్వర్, సంజీవయ్య, గీతమాలిని, జిల్లా ఉపాధ్యక్షులు బిచ్చయ్య, జనార్దన్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, జిల్లాకార్యదర్శులు రాంతీర్థ్ నర్సింలు, అశోక్‌కుమార్, పుండరీకం, నాగన్న, రుక్మోద్దిన్, శ్రీనివాస్, సంజీవ్‌కుమార్‌గౌడ్, జగదీశ్వరయ్య, జిన్‌రాజ్, రాజ్‌కుమార్, సతీష్, ఇర్షద్, మొగులయ్య, నేరేడు నర్సింలు, సాంబశివుడు, సామేల్, నర్సింలు, రవి, బీరయ్య, అమృత్, బాలయ్య, ఖైరత్ అలీ, అమర్‌నాథ్, ఇర్షాన్, సియాసత్, అశోక్, మంజుల, విజయలక్ష్మి, గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

డిసిసి అధ్యక్షుడు తూంకుంటా నర్సారెడ్డి



ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న తూంకుంట నర్సారెడ్డి

కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని ఐఒసిలో కలెక్టర్ కార్యాలయ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల పక్షాన ఉంటుందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనన్నారు. అంతకుముందు దమ్మక్కపల్లిలో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు, విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, కొండపాక మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, గజ్వేల్ సుదర్శన్, జిల్లా ప్రధానకార్యదర్శి అనం తుల నరేందర్, మాజీసర్పంచులు అరెపల్లి మహదేవ్, మల్లేశం, నాయకులు సురేందర్‌రావు, మల్లికార్జున్, ఏర్పులమల్లేశం, నర్సింగరావు, భాస్కర్,చిరంజీవి, బుద్ధి రమేష్ పాల్గొన్నారు.

దుబ్బాక ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్

ఆపరేషన్ నిర్వహించిన వైద్య బృందం

దుబ్బాక, జనవరి 10, ప్రభాతవార్త:

కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నిలిచింది. పేదలపాలిట పెన్నిధిగా ఉంటూ అరుదైన ఆపరేషన్‌లతో దుబ్బాక ప్రాంతమే కాకుండా ఉమ్మడిమెదక్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాలలోని ప్రజలు వైద్యంకోసం రావడంతోపాటుగా మెరుగైనవైద్యం పొందిన ప్రజలు దుబ్బాక ప్రాంతీయ ఆసుపత్రి శభాష్ అంటున్నారు. దుబ్బాక మండలానికి చెందిన గుండ్ల అపర్ణ గత రెండుసంవత్సరాల నుండి కడుపునొప్పితో బాధ పడుతూ దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి వస్తే డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్ని వైద్యపరీక్షలు నిర్వహించి కడుపులో మల్టిపుల్ ఫైబ్రాయిడ్ గడ్డలు ఉన్నాయని నిర్ధారించడం జరిగింది. ఆరోగ్యశ్రీపథకం కింద శుక్రవారం ఆపరేషన్ నిర్వహించగా 5 కిలోల మల్టిపుల్ ఫైబ్రాయిడ్స్‌తోపాటుగా గర్భసం చిని తొలగించడం జరిగిది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ హేమరాజ్‌సింగ్, మత్తు డాక్టర్ రాఘవేందర్, ఆరోగ్యశ్రీ సిబ్బంది శ్రీహరి, నవీన్, మహిపాల్, ఓటి సిబ్బంది, కమలాకర్, సుమలత, శోభ, కల్పన, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకారంలో ఉచిత పశు వైద్యశిబిరం

ఫోటో రైట్ 4: కరపత్రాలను చూపుతున్న దృశ్యం

దుబ్బాక, జనవరి 10, ప్రభాతవార్త:

పశుసంపదను పెంచేందుకు ప్రభుత్వం అన్నిరకాల సహాయసహకారాలు అందించడం జరుగుతుందని పశుగణాభివృద్ధిసంస్థ మెదక్‌జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాంజీ తెలిపారు. పశుగణాభివృద్ధిసంస్థ, పశుసంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం దుబ్బాకమండల పరిధిలోని ఆకారంగ్రామంలో ఉచిత పశువైద్య, ఉచిత గర్భకోశవ్యాధుల నివారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈశిబిరంలో సుమారుగా 50 పైచిలుకు ఆవులు, గేదెలకు వైద్యపరీక్షలు గర్భకోశ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటుగా మందులను పంపిణీచేయడం జరిగిందన్నారు. 15పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడం జరిగింది. అలాగే వివిధరకాల వ్యాధులనివారణకు మందులు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు పశుసంపదపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల పశు వైద్యాధికారి నీహారిక, గోపాలమిత్ర సూపర్‌వైజర్ సత్తార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పరశురాములు, గోపాల మిత్రులు దేవరాజు, మహిపాల్ రెడ్డి, దుర్గేష్, పశుసంవర్ధకశాఖ సిబ్బంది శంకరయ్య, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

సంజీవరావుపేటలో వైకుంఠ ఏకాదశి

నారాయణఖేడ్‌టౌన్, జనవరి 10, ప్రభాతవార్త:

మండలంలోని సంజీవరావుపేటలో శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్క రించుకుని శ్రీలక్ష్మీ అనంతపద్మనాథస్వామి ఆలయంలో ప్రత్యేకపూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోగా ఆలయంలో స్వామివారికి అర్చకులు ప్రవీణ్‌పూజారి, శ్రీనుపంతులు వేదమంత్రాలు వల్లిస్తుండగా అనిష్‌రాజ్ దశ్‌ముఖ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

12 నుంచి పికెఆర్ క్రికెట్ టోర్నమెంట్

నాగల్‌గిద్ద, జనవరి 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కరస్‌గుత్తి గ్రామంలో ఈనెల 12వ తారీఖు నుంచి పికెఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్‌పాటిల్ తెలిపారు. క్రీడల్లో తలపడే ఆసక్తి గల క్రీడాకారులు 1111 రూపాయల ఎంట్రీ ఫీజును చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సచిన్ పాటిల్ వివరించారు.

హిందీ సీఆర్టీ పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

పాపన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పాపన్నపేటోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ సీఆర్టీ పోస్టులో తాత్కాలికంగా పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి బాల లక్ష్మి తెలిపారు. బిఈడి, హెచ్‌పిటి హిందీ సబ్జెక్టుతో ఉతీర్ణులైన మహిళలు ధరఖాస్తులకు అర్హులన్నారు. శనివారం సాయంత్రం వరకు పాఠశాలలో ధరఖాస్తులు చేసుకోవాలని బాల లక్ష్మి వివరించారు.

బడ్జెట్ సమావేశాల్లో రూ.18వేల వేతనం నిర్ణయించాలి

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:

బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18వేల రూపాయల వేతనం నిర్ణయిస్తూ శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్‌చేస్తూ ఆశావర్కర్లు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు రాష్ట్రకమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఆశావర్కర్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఎస్.మహీపాల్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు 18వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లకు రూ.18వేల వేతనంతోపాటు పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితరసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్లను ఎఎన్ఎంగా పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జహీరాబాద్ క్లస్టర్‌కార్యదర్శి శశికళ, ఉపాధ్యక్షులు నంద మ్మ, నాయకులు శ్యామల, లక్ష్మీ, బుజ్జమ్మ, సంగీత, నిర్మల పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి నోటీసును అందిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, జనవరి 10, ప్రభాతవార్త:

ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి నోటీసును అందించారు. సిఐటియు ఎప్పుడూ కార్మికుల సమస్యలపైన పోరాడుతుందని తెలిపారు. నేటి నుండి సమ్మె చేయనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, కోశాధికారి నర్సమ్మలు, ఆయా గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖేడ్ మున్సిపల్ వైస్‌ఛైర్మన్

నారాయణఖేడ్, జనవరి 10 ప్రభాతవార్త:

బీదర్ పట్టణంలో ప్రసిద్ధిచెందిన కుంబర్వాడ అగ్రారం శ్రీఅనంతపద్మనాభ స్వామి దేవాలయన్ని పి.సుధాకర్‌రెడ్డి తదితరులు దర్శించారు. పూజ కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, సర్వేష్, సమల సంగన్న, శ్రీనివాస్, హన్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూమి ఎకరం 20 గుంటలు అన్యాక్రాంతం

దర్మారెడ్డి చెరువులో సర్వే నిర్వహించి హద్దులు పాతుతున్న దృశ్యం

కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త:

కబ్జాకు గురవుతున్న శిఖం భూమిని కాపాడలంటు ఒ వ్యక్తి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. దాంతో జిల్లా కలెక్టర్ స్పందించి తహశీల్దార్‌ను అదేశించగా అధికారులు అట్టి భూమిలో సర్వే చేపట్టారు. వివరాలు కుకునూరుపల్లి మండల పరిధిలోని బోబ్బాయిపల్లి దర్మారెడ్డి చెరువు శిఖం భూమి గత కొంత కాలంగా అక్రమణదారుల చేతిలో కబ్జాకు గురవుతుందని అట్టి భూమిని కాపాడలంటు ప్రజావాణిలో ఒ వ్యకి ఫిర్యాదు చేశాడు. అ ఫిర్యాదు మేరకు కలెక్టర్ అదేశాలతో ఎట్టకేలకు అధికారులు కదిలి అర్ఐ సత్యనారాయణ, ఇరిగేషన్ ఎఈ శ్రీనివాస్, సర్వేయర్‌తో కలిసి చెరువు శిఖం సర్వే నంబర్ 402లో సర్వే చేపట్టి హద్దులను ఏర్పాటు చేశ్మారు. సర్వేలో ఎకరం 20 గుంటల భూమి అన్యాక్రాంతం అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా అర్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ తెలిపారు. శిఖం భూములను అక్రమించడం చట్టరీత్య నేరం అన్నారు.

విద్యార్థులకు టైలు, బెల్టులు అందజేత

శివ్వంపేట, జనవరి 10, ప్రభాతవార్త:

మండలంలోని పిల్లుట్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అదే గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ యువనాయకులు బుర్ర మురళిగౌడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులకు 6వతరగతి నుండి 10వతరగతి వరకు టైలు, బెల్టులు అందజేశారు. ఈసందర్భంగా బుర్ర మురళిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కు తనవంతు తోచినవిధంగా సహాయసహకారాలందిస్తానని అన్నారు. విద్యార్థులకు టైలు, బెల్టులు అందజేసిన బుర్ర మురళిగౌడ్‌కు పాఠశాల తరపున ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండారి నాగేష్, బెస్త కిష్టయ్య, పిల్లి వెంకటయ్య, గుల్లయ్యగారి రాములు, సంద్ర లక్ష్మయ్య, పిల్లి అంజయ్య, పెద్దపులి దుర్గయ్య, రమేష్‌గౌడ్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

నిజాంపేట్, జనవరి 10, ప్రభాతవార్త:

అనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైనవైద్యం అందుకునేందుకు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరుచేయించి బాధితులకు శుక్రవారం అందచేశారు. మండలంలోనిబాచేపల్లి గ్రామానికిచెందిన సాలె సాయిలు, బేగరి సుశీల, చిలుముల లక్ష్మన్, రవిగౌడ్, మాణిక్‌నాయక్‌లకు మెరుగైనవైద్యం అందు కునేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమం లో సొసైటీ మాజీడైరెక్టర్ విజయదుర్గారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్‌గౌడ్, రాజేశ్వర్ గౌడ్, బాబానాయక్, కృష్ణ, బాధితులు పాల్గొన్నారు.

మెథడిస్టు చర్చిలో ఉచిత వైద్య శిబిరం

రామచంద్రాపురం, జనవరి 10, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్‌పరిధిలోని మెథడిస్ట్‌చర్చి ప్రాంగణంలో భారతీనగర్ డివిజన్ పాస్టర్లు, సురక్ష సేవాసంఘం ఆధ్వర్యంలో హ్యాండ్ ఆఫ్ హోప్ ఆశయంవారి సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. వైద్యశిబిరానికి చేరుకున్న ప్రజలకు 18రకాల రక్తపరీ క్షలు, బిపి, షుగర్, కంటి, దంత, ఈసిజీ, ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులను పంపిణీచేశారు. కార్యక్రమంలో భారతీనగర్ డివిజన్ పాస్టర్లు ప్రశాంత్, జయరాజ్, టి.మోతీ, అమృతరావు, శ్యాం, విఠల్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

రామచంద్రాపురం, జనవరి 10, ప్రభాతవార్త:

రామచంద్రాపురం శ్రీనివాస్‌నగర్ కాలనీలోని మెథడిస్ట్‌చర్చి ఆవరణలో శుక్రవారం ఆశయం ఆధ్వర్యంలో హ్యాండ్ ఆఫ్ హోప్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. వైద్యశిబిరానికి కార్పొరేటర్ బూరు గడ్డ పుష్పనగేష్ హాజరై ప్రజలకు పరీక్షలు చేసుకునేలా తనవంతు సహ కారం అందచేశారు. ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు ఎప్పుడూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత వైద్యశిబిరానికి చేరుకున్న ప్రజలకు వైద్యులు పరీక్షలునిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు

జోగిపేట, జనవరి 10,ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం అందోలులోని శ్రీరంగ నాథస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఈ రోజున ఉత్తరంవైపు నుంచి దర్శనం ఉండటంతో భక్తులు భారీసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు తరలిరావటంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈరోజుకు చాలా విశిష్టత ఉండ టంతో స్వామివారి దర్శనానికి వేకువఝాము నుంచే భక్తులు ఆలయానికి విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయాన్ని పూలమాలలతో అందంగా ఆలంకరించారు. ఆలయానికి భక్తుల తాకిడి రాత్రివరకు కొనసాగింది. ఆలయపూజారి శ్యామ్‌పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. పలువురు ప్రముఖులు కూడా ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

క్రీడలతో దేహదారుఢ్యంతోపాటు మానసికోల్లాసం

జోగిపేట, జనవరి 10,ప్రభాతవార్త:

క్రీడలతో దేహదారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కూడా లబిస్తుందని జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. నెహ్రూ యువజనకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన క్లస్టర్‌లెవల్ క్రీడల్లో గెలు పొందినవారికి శుక్రవారం బహుమతులు ప్రదానంచేశారు. కబడ్డీ, వాలీ బాల్, రన్నింగ్, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ సంధ్య, జి.పండరి, కోఆర్డినేటర్ శ్రీకాంత్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి

కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా శుక్రవారం కుకునూరుపల్లిలోని రామాలయంలో, దుద్దెడలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో, అనందనిలయం వృద్ధాశ్రమంలోని వెంకటేశ్వరాల యంలో ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు.

క్లస్టర్ రిసోర్సు పర్సన్ తొలగింపు

కల్హేర్, జనవరి 10, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన కల్హేర్‌లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీరాం సంగయ్య (క్లస్టర్ రిసోర్సుపర్సన్)పై గతసంవత్సరం పోలీసు కేసు నమోదు చేయడంతో ఆయనను విధుల నుంచి తొలగిస్తున్నట్లు సంగారెడ్డి డిఈఓ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఆయనపై పోలీ సులు కొన్ని సెక్షన్‌లు నమోదుచేసి అరెస్టుచేయడంతో పై అధికారుల ఆదేశానుసారం తేది 10.1.2005 నుంచి టెర్మినేషన్ చేయడం జరిగిం దని డిఈఓ తెలిపారు.

నేత్రపర్వంగా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

పాపన్నపేట, జనవరి 10, ప్రభాతవార్త:

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకుని శ్రీవేంకటేశ్వర ఆలయాలు శుక్రవారం భక్తులతో సందడిగా మారాయి. మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని మల్లంపేట, లక్ష్మీనగర్, అన్నారం నాగ్సాన్‌పల్లి, నార్సింగి తదితర గ్రామాల్లో ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు చేరుకుని ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

హత్యాయత్నం చేసిన వ్యక్తి రిమాండ్

పుల్‌కల్, జనవరి 10, ప్రభాతవార్త:

జనవరి 2వ తారీఖున మండలంలోని కోడూర్ గ్రామానికిచెందిన స్నేహితులు మల్లేష్, రాజులు గొడవపడ్డ సంఘటనలో హత్యాయత్నం చేసిన వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొ న్నారు. పోలీసుల కథనం ప్రకారం... మల్లేష్ తనకు తెలిసిన వారివద్ద 20వేల రూపాయలను అప్పుగా తీసుకోవడానికి అవసరమైన షూరిటీగా ఉండ మని రాజును అడిగితే అందుకు రాజు కాదన్నాడు. షూరిటీ ఇచ్చేందుకు నిరాకరించిన రాజుపై కక్షపెంచుకుని మల్లేష్ రాజును హతమార్చేందుకు తనతో తెచ్చుకున్న కత్తితో రాజు గొంతుపై దాడిచేశాడన్నారు. రాజు ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి మల్లేషను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లుగా పోలీసులు పేర్కొనారు.